ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 30 -12-2025 | పేజీలు: 16



# జిల్లాకు నూతన శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ కు పూల మొక్క అం దజేసి శిక్షణ ప్రారంభం

ఐదు నెలలు జిల్లాలో శిక్షణ తీ సుకోనున్న నూతన ఐపిఎస్

బీహార్ రాష్ట్రం పాట్నా పుట్టిన స్థలం, 2023 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన వారు

నేషనల్ పోలీస్ అకాడమీ హై దరాబాద్ నందు ఐపీఎస్ శిక్షణ

13లో



# సదర్మాట్ బ్యారేజ్ ప్రారంభానికి సర్వం సిద్ధం

- యాసంగికి నూతన బ్యారేజ్ నుంచినీరు..? నీటి నిల్వతో నిండు కుండలాబ్యారేజ్
- 18వేల ఎకరాలకు అదనంగా సాగునీరులి ముగుస్తున్న ఎలక్ట్రిఫికేషన్,ఇతర పనులు
- సిద్ధమవుతున్న హెలిప్యాడ్
- జనవరిలో సీఎం రేవంత్ రెడ్డిచేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగే అవకాశం..?

మామడ ,డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి) నిర్మల్ జిల్లాలోని మామడ మండలంలోని పొన్కల్ మరియు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ములారంపూర్ గ్రామాల వద్ద ఉన్న గోదావరి నది పై నిర్మిస్తున్న సదర్ మాట్ బ్యారేజ్ నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. రాబోయే యాసంగి పంటకు ఈ బ్యారేజీ నుంచి సాగునీరు ఉంచాలని లక్ష్మంగా పెట్టుకున్నారు. దీనికి సంబంధి శీచి ఇరిగేషన్ శాఖ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ప్రధానంగా నేషనల్ డ్యామ్ సెఫ్టీ అథారిటీ (ఎన్ డి ఎస్ ఏ)కు ఇరిగేషన్ శాఖ అధికారులు రాసిన లేఖ ప్రాధాన్యతను సంతరించుకుంటోంది.

8లో





# పక్కదారి పడుతున్న ఆశ్రమ సరుకులు

విద్యార్థుల పొట్ట కొడుతున్న వార్డెన్లు ప్రిన్సిపాల్‌లు

నిద్రావస్థలో అధికారులు

రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న గ్రామస్తులు

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి) :** మారుమూల గ్రామీణ ప్రాంతా లతో పాటు అటవీ ప్రాంతాల లో అమాయకత్వంగా నివసి స్తున్న ఆదివాసి గిరిజనులతో పాటు ఇతర గిరిజనులను ఆర్థి కంగా, సామాజికంగా, విద్యాప రంగా అన్ని రకాలుగా అభివృ ద్ధి చేయాలని సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడు తున్న అభివృద్ధి సంక్షేమ పథ కాలు అధికారుల నిర్లక్ష్యం అస మర్ధత వల్ల అవి నీరు గారి పో తున్నాయి. అంతేకాకుండా అ వి పెద్ద ఎత్తున పక్కదారి పడు తున్నాయి. ముఖ్యంగా ఆది వాసి గిరిజనుల పిల్లలను వి ద్యాపరంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీ ణ ప్రాంతాలలో ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలను నెలకొల్పింది. ఈ

# యూరియా పై ఆందోళన వద్దు

కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 29 ,( ప్రజాజ్యోతి ).జిల్లాలో యూరియా కొరత ఏమాత్రం లేదని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. యూరియా నిల్వలు, సరఫరా తీరుపై అధికారులతో సమీక్షించిన అనంతరం సోమవారం కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం రైతుల అవసరాలకు అనుగుణంగా 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొందరు వ్యాపారులు, దళారులు కృత్రిమ కొరత సృష్టించి, అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను భయాందోళనకు గురిచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి అసాంఘిక

8లో

# జావాణిలో భూ బాధితుల వినతి - న్యాయం చేయాలని కోరిన బాధితులు



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి:** సిర్పూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో సర్వే నంబర్ 47లోని 14.08 ఎకరాల భూమికి సంబంధించి నెలకొన్న వివాదంపై జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ భూమిపై అందిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని నిబంధనల ప్రకారం సమగ్ర విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ భూమికి సంబంధించి 1983%-84, 1992-%95 మధ్యకాలంలో జరిగిన రిజిస్ట్రేషన్లు, భూ విలువలు, హక్కుల బదలాయింపులు, రికార్డు మార్పులను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. భూ యాజమాన్యానికి సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. గతంలో ఈ భూమిపై భారీ తేడాలు ఉన్నట్లు ఫిర్యాదులు రావడంతో పాటు పలు రకాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. విచారణలో భూ అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో తహసీల్దార్‌తో పాటు ఇతర రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి భూ సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదే సందర్భంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ బాధితులు సాన మల్లయ్య, పేరా ఉషలు పాల్గొని తమకు చెందిన భూమిని తమకు అప్పగించాలని అధికారులను కోరారు. తమ భూమిని అక్రమంగా ఇతరుల పేర్లపై నమోదు చేశారని ఆరోపిస్తూ న్యాయం చేయాలని విన్నవించారు

# కాపాస్ కిషన్ యాప్‌తో పత్తి రైతులకు కష్టాలు

- సిగ్నల్ సమస్యలతో ఆన్‌లైన్ నమోదు అడ్డంకి
- సమయపాలన పాటించని వ్యవసాయ అధికారులు
- ఆలస్యం అయిన సీసీఐ కొనుగోళ్లు
- రైతుల సమస్యలపై కలెక్టర్ ఏవో కు డివైఎఫ్ఐ వినతి




**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి:** జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులు సీసీఐ ద్వారా పత్తి విక్రయించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పత్తి కొనుగోలు కోసం తప్పనిసరిగా వినియోగించాల్సిన కాపాస్ కిషన్ యాప్ సరిగా పనిచేయకపోవడంతో రైతులు వ్యవసాయ కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నారు. అయినా సమస్యలు పరిష్కారం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్ నమోదు చేసేందుకు యాప్‌లో సిగ్నల్ సమస్యలు తీవ్రంగా ఉండటంతో పాటు, ఉదయం వేళ కార్యాలయాలకు వచ్చిన వ్యవసాయ అధికారులు సమయపాలన పాటించకపోవడం రైతులకు మరింత ఇబ్బందిగా మారింది. మధ్యాహ్నం 12 గంటలైనా కార్యాలయాలకు అధికారులు రాకపోవడంతో రైతులు నిరీక్షణలోనే ఉండిపోతున్నారు. పత్తి కొనుగోలు కోసం ఆన్‌లైన్ నమోదు చేసిన పది రోజులు గడిచినా సీసీఐ అధికారులు పత్తిని తీసుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో పత్తి ఇళ్ల వద్దనే నిల్వ ఉండి పాడవుతోందని, దీంతో భారీ నష్టాలు వాటిల్లుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితిపై జిల్లా వ్యవసాయ శాఖాధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో కిరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టీకానంద్, జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్ పాల్గొన్నారు.

# రోడ్డు నాణ్యతపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలి



**జన్నారం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** రోడ్డు నాణ్యత పై విచారణ జరిపి సంబంధిత అధికారు లపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జన్నారం మం డలంలోని కవ్వాల్ గ్రామం నుండి మండలకేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా వరకు ఇటీవల వేసిన తా రు రోడ్డు పెచ్చులు లెవడంతో సోమవారం రోజున బీఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల నాయకులు రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కోట్ల రూపాయల ప్రజాధనానికి సంబంధించిన ఈ రోడ్డు పూర్తి నా ణ్యత లేకుండా నాసిరకంగా ఉందని రోడ్లు వేసిన రెండు రోజులు కాక ముందే పెచ్చులు పెచ్చులుగా లేచిపోతుంటే ఎంత నాసి రకంగా వుందో కనబడు తోందని అన్నారు. వెంటనే ఆర్ అండ్ బి విజిలెన్స్ విచారణకు ఆదేశించి సంబంధిత కాంట్రాక్టర్ పై అదేవిధంగా నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధి కారులపై చర్యలు తీసుకోవాలని ఈ నాసిరకం రో డ్డును తీసేసి మళ్లీ నాణ్యతతో కూడిన రోడ్డును వేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మం డల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, పట్టణ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్ గౌడ్, భరత్ కుమా ర్, జాడి గంగాధర్, మునవర్ అలీ, శ్రీను, రెడ్డి,యూ సుఫ్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



# మహాప్రస్థానాన్ని సందర్శించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 29, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల పట్టణం కార్పోరేషన్ పరిధిలో కాలేజ్ రోడ్ లోని గోదావరి రోడ్డు లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మహాప్రస్థానాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సందర్శించారు . ఇందులో భారీ ఎత్తున ఎంతో అద్భుతంగా నిర్మించిన శవుని విగ్రహం వద్దకు వెళ్లి మొక్కారు . అధవిదంగా మహాప్రస్థానం లో నిర్మితవుతున్న ,నిర్మాణం పూర్తి అయిన ఉఅద్యవనం , అన్ని రకాల పూల మొక్కలతో పాటు ప్రతి ఒక్కటిని పరిశీలించి , సంబంధిత అధికారులకు పలు రకాల సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులన్ని అనుకున్న సమయానికి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలందరికీ వైద్య సేవలను అందిస్తా

- మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
- మంచిర్యాల నియోజకవర్గంలో అభివృద్ధి పనులను పరిశీలన



**మంచిర్యాల, 29, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్ని అనుకున్న సమయానికి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలందరికీ వైద్య సేవలను అందిస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు . మంచిర్యాల నియోజక వర్గంలో జరుగుతున్నా అభివృద్ధి పనులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సోమవారం పరిశీలించారు .మంచిర్యాల ఐబీ చౌరస్తాలోని నూతనంగా నిర్మిస్తున్న మాత శిశు అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాల పనులను పరిశీలించిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం ఆధ్వర్యంలో చక్కెర వ్యాధి పరీక్షలు



**జన్నారం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం ఆధ్వర్యంలో చక్కెర వ్యాధి ని ర్ధారణ పరీక్షలు నిర్వహించారు. సోమవారం రోజు న జన్నారం మండలంలోని మురుమడుగు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం వారి ఆధ్వర్యంలో 150 మంది గ్రా మ ప్రజలకు ఉచితంగా చక్కెర వ్యాధి నిర్ధారణ ప రీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షు లు తోట లచ్చన్న, కార్యదర్శి ఎర్ర ప్రవీణ్ కుమార్, జోన్ చైర్ పర్సన్ కస్తూరి సతీష్ కుమార్, క్యాబినెట్ మెంబర్ అనుముల రాజన్న, సభ్యులు కొమురెల్లి లచ్చన్న, సైన్ల మల్లేష్, స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

# ఆసిఫాబాద్ డిపో డ్రైవర్‌పై కేసు ఎత్తివేయాలి

**బేషరతుగా బెయిల్ మంజూరు చేయాలని డిమాండ్**



**ఆసిఫాబాద్, టౌన్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ రామారావుపై నమోదైన కేసును పునరాలోచించి వెంటనే ఎత్తివేయాలని, అలాగే బేషరతుగా బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా ఎస్పీ నితికా పంత్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్, ఎఫ్‌సీఐ బోర్డు సభ్యుడు పులగం తిరుపతి మాట్లాడుతూ.. ఆసిఫాబాద్ డిపో డ్రైవర్‌పై పెట్టిన నాన్‌బెయిలబుల్ కేసు అన్యాయమని పేర్కొన్నారు. ఆర్టీసీ యాజమాన్య నిర్లక్ష్యమే ఇందుకు కారణమని, ఈ ఘటనను పునరాలోచించి కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రామారావుకు వెంటనే బేషరతుగా బెయిల్ మంజూరు చేయాలని కోరారు. డిపో మేనేజర్ నిర్లక్ష్యంగా వ్యవహరించినందున ఆయనపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆర్టీసీ కార్మికులు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆర్టీసీ అధికారుల వైఖరి కారణంగా కార్మికులు భయభ్రాంతులకు గురవుతున్నారని విమర్శించారు. డిసెంబర్ 23న రెబ్బెన మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సు వెనుక భాగాన్ని బొలెరో వాహనం ఢీకొనడంతో డ్రైవర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలిపారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరి చిరంజీవి, టీజీఎస్‌ఆర్టీసీ (ఏఐటీయూసీ) డిపో ప్రెసిడెంట్ అశోక్, కార్యదర్శి మోహన్‌బాబు, రామారావు భార్య శారద, కుటుంబ సభ్యులు, అలాగే ఆర్టీసీ కార్మికులు ప్రవీణ్, గోపీ కృష్ణ, తిరుపతి, రాజలింగ్, వెంకటేష్, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

**టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి మణిరామ్ సింగ్**



**మంచిర్యాల, 29, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి మణిరామ్ సింగ్ కోరారు . సమావేశం లో అయన సోమవారం మాట్లాడుతూ , సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల రద్దుకై 2021లో సింగరేణి యాజమాన్యంతో ఒప్పందం చేసుకుంది సిపిఐ అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీ కాదా అని అన్నారు .తెలంగాణ శాసనసభలో సిపిఐ శాసనసభ పక్ష నాయకులు కూనమనేని సాంబశివరావు తెలుగుదేశం పార్టీ సింగరేణిలో దివెండెంట్ ఉద్యోగాలు రద్దు చేసిందని మాట్లాడటాన్ని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) తీవ్రంగా ఖండిస్తుందన్నారు . చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు రద్దు చేస్తే అప్పుడున్న సింగరేణి యజమాన్యంతో డిపెండెంట్ ఉద్యోగాల రద్దు విషయంలో మీ అనుబంధ కార్మిక సంఘం ఏఐటియుసి అగ్రిమెంట్స్ పై ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్మెంట్స్ 2022 లో ఆ ఫైల్ పై మీ యూనియన్ నాయకులు ఎందుకు సంతకం చేసిందన్నారు. ఈరోజు డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో తెలుగుదేశం పార్టీని దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేయడం తగదని, ఇండిపెండెంట్ ఉద్యోగాల పరిరక్షణ కోసం వారి పార్టీ గాని, వారి ఏఐటీయూసీ సంఘం గాని కార్మికుల పక్షాన చేసింది శూన్యమే అన్నారు .తెలుగుదేశం పార్టీ సింగరేణిని ఖాలా పడ్డ పరిశ్రమ (బిఎఫ్ఆర్ ) జాబితా లోకి పోకుండా రక్షించి పరుగు పందెం ద్వారా 40 వేల మందికి సింగరేణిలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వచ్చిన లాభాలలో 10 శాతం వాటా ఇచ్చింది చంద్రబాబు నాయుడు కాదా అని అన్నారు . అలాగే ఇప్పుడు ముందున్న తక్షణ సమస్యలు పక్కదారి పట్టించడం కోసం ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని , సింగరేణిని పరిరక్షించు కోవడం కోసం నాలుగు లేబర్ కోడ్ల రద్దు, మారు పేర్ల సమస్య , కార్మికుల పిల్లలను ఉద్యోగాల్లో చేర్పించుటకు సొంత ఇంటి పథకం, నూతన బొగ్గు గనులు, పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలని ,టిడిపి పార్టీ పై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి మణిరామ్ సింగ్ సింగర్ సింగరేణి కాలరీస్ లేవా యూనియన్ ఉపాధ్యక్షులు గద్దల నారాయణ టి ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొల్లు మల్లయ్య ఓ జీవరత్నం జిల్లా అధ్యక్షులు ఎం కొమురయ్య మాదాసి గోపాల్ సిహెచ్ రమేష్‌లు పాల్గొన్నారు.

# బాలాజీ అనుకోడా లో వృద్ధులకు బ్లాంకెట్ల పంపిణీ....

**చింతలమానేపల్లి.:డిసెంబర్ 29,(ప్రజాజ్యోతి). ప్రతినిధి:** బాలాజీ అనుకోడా, చింతల మానేపల్లి మండలం, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలోని బాలాజీ అనుకోడా గ్రామానికి చెందిన ముడిమడుగుల వంశీ ఆధ్వర్యంలో గ్రామంలోని పేద, వృద్ధుల కోసం బ్లాంకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా చలికాలంలో ఇబ్బం దులు పడుతున్న అనేకమంది ముసలివారికి అవసరమైన బ్లాంకెట్లు అందజేశారు. సమాజంలో మానవ త్వం, సహానుభూతి చాటే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి వంశీ కుటుంబ సభ్యులు, స్నేహితులు అలాగే ఈ కార్యక్రమానికి ఆర్థికంగా మరియు మానసికంగా సహకరించిన కొంతమంది యూట్యూబర్స్ / స్పాన్సర్లు ముఖ్యమైన పాత్ర పోషించారు. వారి సహకారం లేకపోతే ఈ కార్యక్రమం సాధ్యమయ్యేది కాదని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ముడిమడుగుల వంశీ ఈ సందర్భంగా తెలిపారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఆర్ పి ఐ జిల్లా అధ్యక్షులు పురుషోత్తం**



**జన్నారం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** జనవరి 3న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆర్ పిఐ జిల్లా అధ్యక్షులు పు రుషోత్తం అన్నారు. సావిత్రి బాయ్ పూలే జయంతి ఉత్సవ సందర్భంగా బిసిలకు 42 శాతం రిజర్వేష న్ సాధనకై రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ పిఐ) నాయకులు భీం రావ్ అంబేద్కర్ ఆధ్వర్యంలో జనవరి 3వ తేదీన హైదరాబాద్ నగరంలోని కుదు బుల్లాపూర్ మున్సిపాలిటీ గ్రౌండ్ లో జరిగే బహిరం గ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని రిపబ్లిక్ పార్టీ ఆ ఫ్ ఇండియా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పురు షోత్తం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ సభకు ముఖ్య అతిథిగా డాక్టర్ బీఆర్ అం బేద్కర్ మనువడు యశ్వంత్ భీం రావ్, ఏపీ టీఎస్ ఇన్చార్జి మేజర్ డాక్టర్ చంద్రకాంత్, తెలంగాణ రా ష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమా ర్, ఉపాధ్యక్షులు పలేర్ల మైసయ్య, ప్రధాన కార్యద ర్శి పరస శ్రీనివాస్, కోశాధికారి మురళి కృష్ణ, ఆర్ పిఐ బుద్ధిష్ట్ వింగ్ తెలంగాణ అధ్యక్షులు చిత్తూరు అశోక్, ప్రధాన కార్యదర్శి గణేష్ కాంప్లె, ఏస్ ఎస్డి నాయకులు సంతోష్ కాంప్లె లు వస్తున్నారని తెలి పారు. జిల్లాలో ఉన్న ప్రజలందరూ ఈ కార్యక్రమా నికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జనవరి 11న శ్రీ కేతేశ్వర కంకాలమ్మ జాతర.

**జన్నారం, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :** జనవరి 11వ తేదీన జన్నారం మండలకేంద్రంలోని శ్రీ కేతే శ్వర కంకాలమ్మ ఆలయం వద్ద జాతర నిర్వహించ బడునని ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మార్ నర్సింగ రావు తెలిపారు. సోమవారంరోజున మండలకేం ద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 9 ,10, 11 తేదీల లో స్వయంభు శ్రీ కేతేశ్వర కంకాలమ్మ జాతర నిర్వ హించబడుతుందని 9వ తేది శుక్రవారం రోజున శివలింగ సహిత హరిహర దేవతలకు పంచామృత అభిషేకాలు, తీర్థ ప్రసాదం ధ్వజారోహణ కార్యక్ర మాలు, 10వ తేదీ శనివారంరోజున శివలింగ సహి త హరిహర దేవతలకు పంచామృతాభిషేకాలు ఆదివారం రోజున స్వామివారి 12వ వార్షికోత్సవ జాతర నిర్వహించబడునని తెలిపారు. భక్తులు అ ధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపకు పాత్రు లు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిలువేరు నరసయ్య, పర్ల కనక య్య, పిల్లి మల్లయ్య, కోడి జుట్టూ రాజన్న, సంద గోపాల్, పిల్లి అంజయ్య, ఒడిపెల్లి రాములు, ఒడి పెల్లి రాజన్న, పిల్లి రవి, పర్ల శంకర్, శనిగారపు వెంక టేష్, తదితరులు పాల్గొన్నారు.






# నిరుపేదలకు కంటి చూపును ప్రసాదిస్తున్న చెన్నూరు లయన్స్ క్లబ్స్

✦ కంటి ఆపరేషన్ కోసం 50 మందిని రేకుర్తి ఆసుపత్రికి తరలింపు

**మంచిర్యాల/చెన్నూర్ , 29, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో, వైస్ చైర్మన్ లయన్ చిదురా సురేష్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూరు ఆధ్వర్యంలో సోమవారం మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం నిర్వహించగా 102 మంది పేరు నమోదు చేసుకున్నారు . వారికి బీపీ,షుగర్, కంటి పరీక్షల అనంతరం 82 మందిని కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించినట్లు రేకుర్తి ఆసుపత్రి ప్రదినిధి ప్రభాకర్ తెలిపారు . వారిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి ఆసుపత్రికి తరలించినట్లు, వారికి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత భోజన వసతి ఉంటుందని చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, చెన్నూరు క్లబ్ సెక్రటరీ లయన్ సౌడం శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, క్లబ్ సభ్యులు లయన్ బెల్లంపల్లి నాగరాజు గౌడ్, లయన్ జక్కుల సత్యనారాయణ, లయన్ కప్ప ప్రతాప్ సింగ్, రావుల మధుకర్, బుద్దారపు తిరుపతి, కొల్లూరి శంకర్, కొమ్మర నవీన్, భూతం సంతోష్, జిముడా రాజారాం, తాంద్ర రాజేష్, హర్ష, మహమ్మద్ నయీమ్, మహమ్మద్ ఇర్ఫాన్, వసీమ్ మహమ్మద్, మహమ్మద్ సాధిక్, మహమ్మద్ జావిద్, అంగ్రాజ పెల్లి వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో మహిళలకు వృత్తి శిక్షణ కార్యక్రమం.

**మందమర్రి, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి):** మందమర్రి సీఈఆర్ క్లబ్‌లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్, మగ్గం పని, ఫ్యాషన్ రూపకల్పన, సౌందర్య



నిపుణుల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మందమర్రి సేవా సమితి అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ పాల్గొని నూతన కోర్సులను ప్రారంభించారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ అనంతరం స్వయం ఉపాధి మార్గాలు అన్వేషించాలని ఆమె సూచించారు. 2023%-24, 2024-%25 ఆర్థిక సంవత్సరాలలో వృత్తి శిక్షణ కోర్సులు పూర్తి చేసిన 607 మందికి టైలరింగ్, ఫ్యాషన్ రూపకల్పన, సౌందర్య నిపుణులు, మగ్గం పని, కంప్యూటర్ డీసీఏ సర్టిఫికెట్లు అందజేశారు. ఏఐటీయూసీ మందమర్రి శాఖ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ సిహెచ్. అశోక్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, సేవా సమితి సమన్వయకర్త నెల్సన్, శిక్షకులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్

**కేరమేరి డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** అసిఫాబాద్ జిల్లా కేరమేరి మండలం ఎస్సీ కాలనీకి చెందిన రామచందర్ కోడలికి డెలివరీ సమయంలో అనారోగ్య సమస్యలు తలెత్తాయి. ఆమెను అసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అయితే అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. విషయం తెలుసుకున్న జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ వెంటనే అసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ 108 అంబులెన్స్ యాజమాన్యంతో మాట్లాడి, బాధిత గర్భిణిని ఉచితంగా హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు. సకాలంలో స్పందించి మానవత్వాన్ని చాటుకున్న రాథోడ్ రమేష్‌కు స్థానికులు అభినందనలు తెలిపారు.



# సింగరేణి విశ్రాంత కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి తమ కార్యాలయం ఎప్పుడు సిద్ధంగా ఉంటుంది

▭ గోదావరిఖని సీఎంపిఎఫ్ కమిషనర్ హరి పచౌరీ

**మంచిర్యాల, 29, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** సింగరేణి విశ్రాంత కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి తమ కార్యాలయం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని గోదావరిఖని సీఎం పిఎఫ్ కమిషనర్ హరి పచౌరీ తెలిపారు. సెంటినరీ కాలనీ సాయి ఫంక్షన్ హాల్ లో సోమవారం సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని ఏరియాల రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగులతో ద్వితీయ ఆత్మీయ మహా సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య అధ్యక్షుడు వహించగా, ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు సురభి వెంకటప్రసాదుల ఆద్వర్యం లో సమ్మేళనం విజయవంతంగా కొనసాగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గోదావరిఖని సీఎంపిఎఫ్ కమిషనర్ హరి పచౌరీ, అసిస్టెంట్ కమిషనర్ డా. గోవర్ధన్, సింగరేణి రిటైర్డ్ డైరెక్టర్ దత్తాత్రేయులు, పి బాబురావు , ఇతర ప్రాంతాల వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎంపిఎఫ్ కమిషనర్ హరి పచౌరీ సింగరేణి విశ్రాంతి కార్మికులకు సంబంధించిన పలు సమస్యలపై మాట్లాడారు. పరిష్కారాన్ని చూపెట్టారు. వెయ్యి లోపు తక్కువ పెన్షన్ వస్తున్న వారికి ఒప్పందం జరిగిన వెయ్యి రూపాయల పెన్షన్ అమలవుతున్నదని, కానీ అది విఆర్ఎస్ ద్వారా పదవి విరమణ పొందిన వారికి, అలాగే రాజీనామా చేసినవారికి, మెడికల్ అన్ పిట్ అయిన వారికి వర్తించదని, అయితే వీరి తదనంతరం భాగస్వామి అయిన భార్యకు వితంతు పెన్షన్ 1000 రూపాయలు వర్తిస్తుందని తెలిపారు. 11వ వేతన ఒప్పందానికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడం జరిగిందని, రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్లను దాదాపు అన్నిటిని పరిష్కరించామని, గోదావరిఖని పరిధిలోని అన్ని ఏరియాలకు పంపించడం కూడా జరిగిందని తెలిపారు. తాను 26 ఫిబ్రవరి, 2026 న పదవి విరమణ పొందుతున్నానని, ఈ ప్రాంతంలో వేలాదిమంది రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్, నెలవారి పెన్షన్ లను సెటిల్ చేయడంలో తనకు ఎంతో సంతృప్తిని ఆనందాన్ని మిగిల్చిందన తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ డా. గోవర్ధన్ కూడా సీఎం పిఎఫ్ కార్యాలయంలో జరిగే విషయాలను వివరించారు. రిటైర్మెంట్ ఉద్యోగులకు వారి సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటామని అన్నారు. ఇందులో పాల్గొన్న రిటైర్డ్ డైరెక్టర్ దత్తాత్రేయ, అయితే డిప్యూటీ సూపర్డెంట్ బాబురావులు పెన్షన్ పెరుగుదల గురించి వేసిన కేసు విషయాలను, ఢిల్లీ కోర్టులో జరుగుతున్న పరిణామాలను, వివరాలను వివరించారు. పెన్షన్ స్కీం 1998 నుంచి అమలు అవుతున్నదని, కానీ అందులో పేర్కొన్న ప్రకారం 3 సంవత్సరాలకు ఒకసారి రివ్యూ జరపడం లేదని, బొగ్గు గని కార్మికుల 8 వ వెరీ బోర్డ్ వరకు రిటైర్డ్ అయిన ప్రతి కార్మికునికి అతి తక్కువ పెన్షన్ వస్తుండడంతో పెరిగిన ధరలకు అనుకూలంగా లేకపోవడంతో రిటైర్డ్ కార్మికుడు అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. గోదావరిఖని సీఎం పీఫ్ కార్యాలయ పరిధిలో 84 వేల మంది సింగరేణి పెన్షన్ దారులు ఉన్నారని తెలిపారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా 4 లక్షల 16 వేల మంది బొగ్గు గని పెన్షన్ దారులు ఉన్నారన్నారు. 10 వేతన ఒప్పందం నుంచి కొంతమేరకు పెన్షన్ పెరిగిందని తెలిపారు. పెన్షన్ పెరుగుదల గురించి సుప్రీంకోర్టులో కేసు వేసి సంప్రదించగా, తాము వేసిన కేసును ఢిల్లీ హైకోర్టుకు ట్రాన్స్ఫర్ చేశారని 2015 నుంచి ఆ కేసు నడుస్తున్నదని, 2026 ఫిబ్రవరి లేదా మార్చి లోగా పెన్షన్ పెంపుదల గురించి కేసు ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే జాతీయ కార్మిక సంఘాలు, ఇతర సింగరేణి కార్మిక సంఘాలు సింగరేణి రిటైర్డ్ కార్మికులైన భార్యా,భర్తలతో పాటు కుటుంబం నేటి ధరలకు అనుకూలంగా తమ జీవితకాలం వెళ్లబుచ్చడానికి పెన్షన్ పెరుగుదలకు సహకరించాలని ఈ సమావేశంలో తీర్మానించి కోరారు. కనీస పెన్షన్ 15 వేలకు పెంచాలని, ఐదు శాతం ఇంక్రిమెంట్ పెంచాలని, కరువు బత్యంతో కూడిన పెన్షన్ ఇవ్వాలని కోరారు. అదే విధంగా వైద్యం కోసం ఇచ్చిన సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు ద్వారా చికిత్సకు అందిస్తున్న 8 లక్షల ను 25 లక్షల పెంచాలని, గ్రాట్యుటీ 20 లక్షల సీలింగ్ 2016 జులై 1 నుండి అమలు చేయాలని, అదేవిధంగా ప్రతి జిల్లా కేంద్రంలో డిస్పెన్సరీ ఏర్పాటు చేసి అక్కడి నుంచే రిటైర్డ్ ఉద్యోగికి మందులు ఇవ్వాలని కూడా కోరారు. రిటైర్డ్ ప్రతి ఉద్యోగికి తెల్ల కార్డు ఇవ్వాలని ,ఇందిరమ్మ గృహం అందించాలని, సీనియర్ సిటిజన్ సర్టిఫికెట్ ఇవ్వాలని, ట్రైను, బస్సులలో ఫ్రీ రాయితీ కల్పించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరు అయిన ముఖ్య అథితులను , 70 ఏళ్ళు దాటిన సీనియర్ రిటైర్డ్ ఉద్యోగులను శాల్వాలతో, మేమొంటో తో సన్మానించారు . సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని ఏరీయల ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశం లో విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున సమస్యలపై వక్తలు మాట్లడారు . అన్ని ఏరియాలో కమిటీలు వేసి సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ను పటిష్ట పరచాలని వక్తలు మాట్లాడడం జరిగింది. ఆత్మీయంగా కలుసుకుని మనం సమస్యల కోసం, ఆరోగ్యం కోసం, మనం ఉద్యోగం చేసినప్పుడు అంటూ జ్ఞాపకాలను కోసం నెమరు వేసుకున్నారు . సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి సత్కరించారు . అధ్యక్షుడు గౌతం శంకరయ్య,జనరల్ సెక్రటరీ పట్నం సత్యనారాయణ ,వేగోలపు మల్లయ్య ,ఉపాధ్యక్షుడు జవహార, మొండయ్య ,పాముల శేషగిరి, రఫి, ఇంకా విధ ఏరియాల నుంచి రిటైర్డ్ కార్మిక సంఘాల నాయకులు రాళ్లబండి రాజన్న, పూదరి నర్సయ్య (మంచిర్యాల ) దామోదర్ (వరంగల్ ),పాలేటి ప్రసాద్ .వి.నాగేశ్వరరావు (కొత్తగూడెం ), ఆచార్యులు(ఆంధ్ర )రాధాకృష్ణ (కేరళ ) , వజీర్ (బెల్లంపల్లి ) తదితరులు పాల్గొన్నారు .



# పంచాయతీ కార్యదర్శి మౌనికతో కలిసి లబ్ధిదారుల ఇంటి స్థలాలకు భూమి పూజ చేసిన సర్పంచ్ రాచెర్ల రజినీ మహేష్

- సిర్పూర్(టి)శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ రావు సహకారంతో అచెల్లి గ్రామ పంచాయతీకి 6 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- గ్రామ పంచాయితీ సర్పంచ్, నాయకులకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**డిసెంబర్ 29, సిర్పూర్ (టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని అచ్చెలి గ్రామపంచాయతీకి సిర్పూర్(టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు సహకారంతో 6 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచర్ల మహేష్ తెలిపారు. లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి వారి ఇంటి స్థలాలకు అచెల్లి గ్రామ సర్పంచ్ రాచర్ల రజిని,మహేష్ పంచాయతీ సెక్రెటరీ మౌనిక తో కలిసి భూమి పూజ చేశారు.అనంతరం వీరు మాట్లాడుతూ.. ఇండ్లు లేని నిరుపేదలు ఆత్మగౌరవంతో నివసించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అమలు పరుస్తున్న ఇందిరమ్మ ఇండ్లనువెంటనే నిర్మించుకోవాలని కోరారు. వీరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావుకు సహకరించిన సర్పంచ్ రాచర్ల రజిని మహేష్ లకు బ్ధిదారులు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.లబ్ధిదారులు ఈ భూమి పూజ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉదినేపల్లి మల్లేష్, పిట్టల రవి,బీజేపీ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు కమ్మరి మహేష్, తెకం భీమ్ రావు,దూలం సతీష్,లక్ష్మి నారాయణ,బండారి శ్రీను,ఫీల్డ్ అసిస్టెంట్ జాడె నానాజీ లబ్ధి దారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం వేడుకల్లో భద్రతే లక్ష్యం

**నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు**

**కాగజ్ నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ హెచ్చరిక**



**కాగజ్ నగర్ రూరల్: డిసెంబర్29 (ప్రజా జ్యోతి) :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు కాగజ్ నగర్ డివిజన్ డీఎస్పీ వాహిదుద్దీన్ తెలిపారు. వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. డిసెంబర్ 31 సాయంత్రం 6 గంటల నుంచి కాగజ్ నగర్ డివిజన్ వ్యాప్తంగా పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉంటూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్‌తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇళ్లలోనే శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గానీ నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదని పేర్కొన్నారు. పోలీసుల అనుమతి లేకుండా ఎలాంటి నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. డీజేలు, అధిక శబ్దాలతో టపాసులు కాల్చడం నిషేధమని, ఇతరులను ఇబ్బంది పెట్టేలా కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లు తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇళ్లపై, ప్రైవేట్ ఆస్తులపై, వీధి దీపాలపై రాళ్లు వేయడం, అద్దాలు పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టడం వంటి ఘటనలు జరిగితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికే మూసివేయాలని, మైనర్లకు మద్యం అమ్మకూడదని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా కేసులు నమోదు చేస్తామని చెప్పారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు లేదా సంరక్షకులపై కూడా కేసులు నమోదు చేస్తామని, ప్రమాదాలు జరిగితే బాధ్యత వారిదేనని స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించే ఎలాంటి కార్యక్రమాలైనా ముందస్తుగా పోలీసు శాఖ అనుమతి తప్పనిసరి అని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన విషయాలు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్%-%100కు సమాచారం అందించాలని, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని డీఎస్పీ వాహిదుద్దీన్ కోరారు. 2026 సంవత్సరం ప్రజలందరికీ మేలు కలిగేలా ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కొమురంభీమ్ జిల్లాలో యూరియా కొరత రాకుండా ఏర్పాట్లు :కలెక్టర్



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే సోమవారం ప్రకటించినట్లుగా, జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సరఫరాలో ఎటువంటి లోటు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అతనివారిని ప్రకారం, 2025-26 యాసంగి సీజన్ కోసం 3,965 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు 4,094 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయి. ఈ నిల్వలు డీలర్లు, సహకార సంఘాలు, మరియు మార్క్ ఫెడ్ గోదాముల్లో సురక్షితంగా ఉంచబడ్డాయని, అందువల్ల రైతులకు నిత్యం యూరియా సరఫరా ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.



# ఫైవ్ స్టార్ బ్యాంకుపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ వినతి**

**జైపూర్:డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** ఫైవ్ స్టార్ బ్యాంకు నిర్వాహకుల దౌర్జన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన నిరుపేద దళిత యువకుడు కొండేటి సతీష్‌ను ఫైవ్ స్టార్ బ్యాంకు సిబ్బంది తీవ్రంగా వేధించారని, ఆ మానసిక ఒత్తిడిని భరించలేక ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. అనంతరం కూడా బ్యాంకు సిబ్బంది అతని భార్య కొండేటి రజితను డబ్బులు కట్టాలంటూ మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు.రాత్రి ఇంటికి వచ్చి అసభ్యంగా దూషించడంతో పాటు, మరుసటి రోజు ఉదయం పిల్లలు ల్యాప్‌టాప్ ద్వారా క్లాసులు వింటున్న సమయంలో దుర్భాషలాడి వారిని నెట్టి వేసి ల్యాప్‌టాప్‌ను బలవంతంగా తీసుకెళ్లారని పేర్కొన్నారు.రాత్రి నలుగురు వ్యక్తులు ఇంటికి వచ్చి డబ్బులు కట్టకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరించినట్లు తెలిపారు. ఈ ఘటనల వల్ల కుటుంబం తీవ్ర మానసిక వేదనకు గురైందన్నారు.అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు అధిక వడ్డీలతో రుణాలు ఇచ్చి, వారపు/పక్షవారపు ఈఎంఐల పేరిట మహిళలను అసభ్యంగా మాట్లాడుతూ వేధిస్తున్నాయని ఆరోపించారు. కాబట్టి ఫైవ్ స్టార్ బ్యాంకు యజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవడంతో పాటు, అధిక వడ్డీ వ్యాపారం చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజలను పీడిస్తున్న అన్ని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిల్ల మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మంతెన మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మంచిర్యాల పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ బెల్లంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి నృతరి శివ మాదిగ, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శివపల్లి స్వయంభు ఆలయాన్ని దర్శించిన సుగుణక్క



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం గూడెం పంచాయతీ పరిధిలోని శివపల్లి అడవుల్లోని ఆదివాసీల ఆరాధ్య దైవం స్వయంభు శ్రీ శంభు మహాదేవ్ ఆలయాన్ని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం అర్ధరాత్రి సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, పూజారి బండి ఇస్తారీ స్వామిని శాలువాతో సన్మానించారు. భక్తులకు ప్రాధాన్యతను ఇచ్చుతూ సుగుణక్క, ఆలయానికి కనీస రోడ్డు సౌకర్యం కూడా లేని పరిస్థితిని వ్యక్తం చేసి, భక్తుల సౌకర్యార్థం మట్టి రోడ్డు నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, భక్తులు ఆశ్రయం పొందేందుకు ఆలయంలో షెడ్డు ఏర్పాటు కోసం అవసరమైన నిధులు సమకూర్చుతానని తెలిపారు. ఆదివాసీ సమాజం ఆధ్యాత్మికత, సంప్రదాయాలు, జీవన విధానాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేసి, అడవుల్లో నివసించే ఆదివాసీల జీవితం, వారి దేవుళ్లతో ఉన్న అనుబంధం అత్యంత పవిత్రమైనదని, ఈ సంస్కృతిని కాపాడటానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# సర్పంచ్ జుగాదిరావు ఆధ్వర్యంలో రహదారి సమస్యలకు తక్షణ పరిష్కారం



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** వావుదం నుండి ఖాప్రి వరకు ప్రధాన రహదారి పక్కన ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు స్థానికులకు పెద్ద ఇబ్బందిగా మారాయి. రహదారి మధ్యలో ఉన్న ఈ మొక్కలు వాహనాల సంతులనాన్ని, సురక్షిత ప్రయాణాన్ని అంతరాయపరుస్తూ, పాదచారులకు ప్రమాదాన్ని కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, వావుదం గ్రామ సర్పంచ్ కోరెంగ జుగాదిరావు తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సర్పంచ్ ప్రకారం, "వాహనాలు సదలకుండా రోడ్డుపై వెళ్ళలేకపోవడం, పాదచారులకు ప్రమాదం, రహదారి సౌకర్యం లోపం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ పిచ్చిమొక్కలను తొలగించి రహదారి పక్కన చదును ఏర్పాటు చేస్తే రహదారి సౌకర్యం, భద్రతలో తాత్కాలికంగా మరియు దీర్ఘకాలికంగా సానుకూల మార్పులు కలుగుతాయి" అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్పంచ్ జుగాదిరావు, స్థానిక సిబ్బంది మరియు భద్రతా అధికారులు సమస్యను విశ్లేషించి, మట్టితో చదును నిర్మించడానికి కావలసిన వనరులు సమకూర్చే విధంగా పనులను ప్రారంభించనున్నారు. ఈ పద్ధతిలో రహదారి పొడవునా పాదచారుల కోసం సురక్షిత మార్గం ఏర్పడటం, వాహనాల కోసం వంతెనలు, చదునులు ఏర్పాటు చేయడం సులభమవుతుంది. స్థానికులు సర్పంచ్ నిర్ణయాన్ని ఆసక్తిగా స్వీకరించారు. రహదారి సౌకర్యం మెరుగవడం వల్ల ప్రయాణం సులభమవుతుందని, భద్రత పెరగడం వల్ల పిల్లలు, వృద్ధులు సురక్షితంగా రహదారిని ఉపయోగించగలరని అభిప్రాయపడ్డారు. పంచాయతీ ద్వారా చేపట్టే ఈ చర్యకు గ్రామ ప్రజలు పూర్తి మద్దతు వ్యక్తం చేశారు. సర్పంచ్ జుగాదిరావు మాట్లాడుతూ, "ఈ ప్రయత్నం వావుదం ఖాప్రి రహదారి మాత్రమే కాక, ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా ఉంటుంది. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలను ముందుగానే గుర్తించి, పంచాయతీ ద్వారా పరిష్కరించడం మా ప్రాధాన్యం" అని పేర్కొన్నారు

# దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యు ఐ అండ్ పి టి ) కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలి పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్.,**



**మంచిర్యాల, 29, డిసెంబర్ ( ప్రజా జ్యోతి):** నెలవారీ నేర సమీక్ష సమావేశంలో భాగంగా సోమవారం సాయంత్రం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్ల పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీపీ మంచిర్యాల, అడిషనల్ డీసీపీ (అడ్మిన్), ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్ వారీగా పెండింగ్ కేసుల స్థితిగతులు, నేరస్థుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్ షీట్ల దాఖలుపై పోలీస్ కమిషనర్ సమీక్షించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించి, గతంలో జరిగిన లోపాలు, భవిష్యత్తులో కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ అధికారులతో చర్చించారు. సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరచడంతో పాటు కేసుల పరిష్కార శాతాన్ని పెంచాలని సూచించారు. పాత మరియు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యు ఐ అండ్ పి టి) కేసులను ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించు కోవాలన్నారు. ప్రతి కేసును పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించాలని, ముఖ్యంగా మహిళలపై నేరాలకు సంబంధించి కేసుల్లో సాక్ష్యాధారాలను బలంగా కోర్టుకు సమర్పించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన సూచనలు కూడా చేశారు.ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసుల్లో బాధితులకు పరిహారం త్వరగా అందేలా చూడాలని, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, వేగంగా స్పందించే చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో సమన్వయంతో పనిచేసి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, కారణాలపై విశ్లేషణ చేయాలన్నారు. విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలతో సమావేశాలు నిర్వహించి, రోడ్డు సేఫ్టీ వాలంటీర్లను ఏర్పాటు చేయాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించి, బాధితులకు సకాలంలో సహాయం అందించాలని, గంజాయి, డ్రగ్స్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీసీపీ మంచిర్యాల ఎ.భాస్కర్ ఐపీఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఎస్బీ ఏసీపీ నాగేందర్ గౌడ్‌తో పాటు కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, ఎస్సైలు పాల్గొన్నారు.





# మధ్యాహ్న భోజన కార్మికులకు జరిగిన జిల్లా స్థాయి వంటల పోటీల్లో

**సిర్పూర్(టి) జడ్పీఎస్ఎస్ పాఠశాల మధ్యాహ్నం భోజనం కార్మికురాలు విజయ బృందానికి జిల్లాస్థాయిలో 2వ బహు మతి రావడంతో మండల విద్యాధికారి సదాశివుడు తరపున అభినందన శుభాకాంక్షలు**

**డిసెంబర్ 29, సిర్పూర్ (టి) నియోజకవర్గ స్థాయి ప్రజాజ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికురాలు విజయ బృందానికి వంటల పోటీలో 2వ బహుమతి అందుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికురాలు విజయ మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన కార్మికులకు జరిగిన జిల్లా స్థాయి వంటల పోటీల్లో తమ బృందం విజయ వంతంగా నెగ్గడంతో రెండవ బహుమతి దక్కిందని అన్నారు. ఈ విజయం నాతో పాటు మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్న మా బృందం వంటల పోటీలో పలు రకాల వంటలు వడ్డించి గెల్చుకుందామని అన్నారు.సిర్పూర్ (టి) జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు విద్యులు విధులు నిర్వహిస్తున్న మేము వంటల పోటీల్లో 2వ బహుమతిగా విజయవంతంగా గెలవడంతో మండల విద్యాధికారి సదాశివుడు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారని మధ్యాహ్న భోజన కార్మికురాలు విజయ తెలిపారు.

# రక్తదాతను సన్మానించి మానవతను చాటిన ఎస్ఐ సందీప్ కుమార్

**కాగజ్ నగర్ రూరల్: డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో రక్తదాత వెంకటేష్‌ను ఎస్ఐ సందీప్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఒక్క మెసేజ్‌కు స్పందించి వెంటనే రక్తదానం చేసి ఒక ప్రాణాన్ని కాపాడిన వెంకటేష్ సేవలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. మానవతా విలువలకు పెద్దపీట వేస్తూ, ప్రజల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరిస్తున్న ఎస్ఐ సందీప్ కుమార్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానికులు ప్రశంసిస్తున్నారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని, ముఖ్యంగా యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. చట్ట పరిరక్షణతో పాటు సేవాభావంతో ప్రజలకు చేరువవుతున్న ఎస్ఐ సందీప్ కుమార్ గారి పనితీరుపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. వెంకటేష్ చేసిన సేవ యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందని, ఇలాంటి సేవలను గుర్తించి ప్రోత్సహించడం వల్ల మరింత మంది ముందుకు వస్తారని ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు పాల్గొన్నారు.





# డబ్బా గ్రామ నూతన సర్పంచ్ సంతోష్ డోంగ్రే కి ఘనంగా సన్మానం.

**ఘనంగా సన్మానించిన భాజపా జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం...**

**చింతలమానెపల్లి :డిసెంబర్ 29,(ప్రజాజ్యోతి) :** ప్రతినిధి.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామపంచాయితీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సంతోష్ డోంగ్రే ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరంవారు మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను రాజకీయ పార్టీలకు అతీతంగా ఇరువురు నేతలు చర్చించి స్నేహపూర్వకంగా అన్నదమ్ముల, స్నేహ భావంతో అనుబంధం లాగా ఐక్యతతో గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకుకెళ్ళాలనీ,రాజకీయాలు కేవలం ఎన్నికల వరకు మాత్రమే ఉండాలనీ, తర్వాత కలిసికట్టుగా అభివృద్ధి కోసం పెద్దపీట వేయాలని,సాధ్యమైనంత వరకు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండేవిట్టల్ సహాకారంతో ఎక్కువ నిధులు మంజూరు చేయించుకొని,గ్రామభివృద్ధి కొరకు తోడ్పాడుదము అనీ నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలో డబ్బా గ్రామపంచాయితీ కార్యదర్శి కృష్ణ యాదవ్,వార్డు సభ్యులు అంగోల్ల చిలుకయ్య యాదవ్, అద్దాల శ్రీకాంత్ నాయకులు జుమిడి సాగర్,రాంటెంకి దినేష్,మున్నావర్ ఖాన్, బండ శేఖర్ యాదవ్,టాకిరె వరప్రసాద్,దోని శంకర్, వడయ్ శేఖర్,పెద్దలు రాంటెంకి భోజయ్య,నానబోయిన రాములు, దుర్గం మధు ,దోని మల్లేష్,నక్క కిష్టయ్య, దుర్గం లక్ష్మణ్ తదితరులుపాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ డేవిడ్ కి వినతి పత్రము అందజేత



**కేరమెరి డిసెంబర్ 29, ప్రజా జ్యోతి కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా :** కేరమెరిమండల్ కేంద్రంలోని ముఖదం గూడా గ్రామపంచాయతీ మహారాజుగూడ గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. తక్షణమే స్పందించిన అడిషనల్ కలెక్టర్ సంబంధిత బిఎస్ఎన్ఎల్ ప్రతినిధులతో మాట్లాడి మహారాజుగూడా లో బిఎస్ఎన్ఎల్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరడం జరిగింది.

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలోభారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరిన హై కోర్ట్ అడ్వకేట్ జావిద్ అలీ ఖాన్



**డిసెంబర్ 29, సిర్పూర్(టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి :** ప్రతినిధి:బిబిహైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో, హైకోర్టు అడ్వకేట్ జావిద్ అలీ ఖాన్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే నాయకత్వం అదేవిధంగా రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పోరాటాలు తనకు ప్రేరణగా నిలిచాయి. వారి ప్రజా పోరాటాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నానని అన్నారు.ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని అన్నారు జావీద్ అలీ ఖాన్ చేరిక కాంగ్రెస్ పార్టీకి మరింతశక్తి చేకూరుస్తుంది.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ఎడ్యుకేట్ శ్రీకాంత్ పటేల్ పాల్గొన్నారు.

# కౌటాల మేజర్ గ్రామపంచా యతీ సర్పంచ్ నక్క శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధల దేవయ్య

**శాలువలతో ఘనంగా సన్మా నించి,సత్కరించి,పుష్పగుచ్చం అందించి అభినందించినఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ జాతీయ నాయకులు రేగుంట కేశవరామ్ మాదిగ,పస్తం అంజన్న**



డిసెంబర్ 29, సిర్పూర్(టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:బికొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని కౌటాల మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకు డు నక్క శంకర్ మాదిగ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించడంతో నక్క శంకర్ మాదిగను వీరితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవి బాధ్యతలు ఉన్న ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు సిద్ధల దేవయ్య మాదిగను వీరి నివాసా లకు వెళ్లి ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు సర్పంచ్ నక్క శంకర్ మాదిగను, మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దల దేవయ్య మాదిగ ను వీరి నివాసాలకు వెళ్లి వీరిని శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించి, పుష్ప పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు రేగుంట కేశవరావు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి పస్తం అంజన్న,ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులు నక్క శంకర్ మాదిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించి సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపడుతున్న నక్క శంకర్ తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయ కులు సిద్ధల దేవయ్య మాదిగను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించడం జరిగిందని అన్నారు. కౌటాల మండల గ్రామ పంచాయతీ అన్ని వర్గాల ప్రజలు నక్క శంకర్ మాదిగ పై నమ్మకంతో తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధం గా వీరిద్దరికీ తమ పార్టీల తరఫున అవకాశం కల్పించి సహకరించిన ఆ పార్టీల నాయకులకు ధన్యవా దాలు తెలిపారు.అనంతరం తలోడి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల నాయకు లు గుడిసెల కార్తీక్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు రేగుంట కేశవ రామ్ మాదిగ, బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి పస్తం అంజన్న వీరినివాసానికి వెళ్లి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ధైర్యంగా ఉండా లని ఓదార్చారు. అనంతరంఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ నాయకులు రేగుంట కేశవరామ్ మాదిగ, బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి పస్తం అంజన్న మాట్లాడుతూ..మాదిగలు రాజకీయపరంగా చైతన్యం కావాలన్నారు.జిల్లాలోని వివిధ పార్టీల కు చెందినటువంటి రాజకీయ నాయకులు మాదిగల ను ఓట్లు వేసే యంత్రాలుగా కాకుండా మాదిగ జాతికి రాజకీయ చైతన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ప్రతి మండలంలో దాదాపు 20 గ్రామపంచాయతీలకు తగ్గకుండా ఉన్నాయని మాదిగలకు, మాదిగ ఉపకులాలకు సర్పంచ్ ఎన్నికల లో అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందాలని అన్నారు.అధికార పార్టీ మొదలుకొని ప్రతిపక్ష పార్టీ ఇతర పార్టీలు ఏనాడూ మాదిగలకు అధ్యక్ష పదవులు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు.మాదిగలను ఓట్లు వేసే యంత్రాలుగా వాడు కొని వారి వారి విజయోత్సవ కార్యక్రమాలలో పనులు చేయడా నికి మాత్రమే వినియోగించుకుం టున్నారే తప్ప ఏ గ్రామ పంచా యతీలో చూసిన మాదిగలకు సర్పంచ్ అయ్యే అవకాశాలు కల్పించడంలో వివక్షత చూపు తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ రంగాల్లో కూడా ఎస్సీల వర్గీకరణ వారి, వారి జనాభా నిష్పత్తి ప్రకారము రిజర్వేషన్లను కల్పించాలని ప్రభు త్వాలకు విజ్ఞప్తి చేశారు.రాబోయే జెడ్పిటిసి,ఎంపీటీసీ మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీల వర్గీకరణ ప్రకారము రిజర్వేషన్లు కల్పించి మాదిగలకు రాజకీయ చైతన్యం కల్పించాలని ప్రభుత్వానికి ఆయా పార్టీలకు విజ్ఞప్తి చేశారు.ఎస్సీ(ఏ) (బి) (సి) వర్గీకరణ విద్య ఉద్యోగ ఆర్థిక రంగాలలో కాకుండా రాజ కీయ రంగాల్లో కూడా వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర జిల్లా నాయకులు పిట్టల సత్యనా రాయణ మాదిగ,విట్టల్ మాదిగ, నక్క విజయ్ మాదిగ, సిద్దాల దేవయ్య మాదిగ, గుడిసెల రవి మాదిగ, జలంపల్లి శ్రీనివాస్ మాదిగ,యువకులు,వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలాల్లో పర్యటించి నూతన సర్పంచులను సన్మానించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క..

**సోమిని గ్రామంలో కొమరం భీం విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన సుగుణక్క....**



**చింతలమానేపల్లి:డిసెంబర్ 29,(ప్రజాజ్యోతి):** ప్రతినిధి.డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం రాత్రి బెజ్జూర్, చింతలమానేపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించగా,ప్రతి గ్రామంలో డప్పు వాయిద్యాలు, పూలవర్షం మధ్య సుగుణక్కకు ఘన స్వాగతం లభించింది. మర్తడి గ్రామంలో మండల అధ్యక్షుడు బూస శంకర్ ఆధ్వర్యంలో గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు ఆమెను శాలువాలతో సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు. బెజ్జూర్ మండలం సోమిని గ్రామంలోని ప్రధాన కూడలిలో కుమురంభీమ్ చిత్రప టానికి నివాళులర్పించిన సుగుణక్క,కుమురంభీమ్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పెగడపల్లి సరితతో పాటు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందిం చారు. అనంతరం మొగవెల్లి గ్రామాన్ని సందర్శించిన సుగుణక్క ,అక్కడ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కొడప శంకర్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.చింతలమానేపల్లి మండలంలోని గూడెం గ్రామపంచాయతీలో పర్యటించిన డీసీసీ అధ్యక్షురాలు,నూతన సర్పంచ్ కస్తూరి సునీత రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ ఎల్లప్పుడూ తోడుంటుందని సుగుణక్క పేర్కొన్నారు.

# సదర్మాట్ బ్యారేజ్ ప్రారంభానికి స్వరం సిద్ధం

గోదావరి నది నుంచి వచ్చే నీటిని సదర్మట్ బ్యారేజ్ వద్ద నిలుపుదల చేసేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు ఎన్ డి ఎస్ ఏ అనుమతిని కోరుతూ లేఖను రాశాడు. ఈ మేరకు బ్యాకేజీ గేట్లు మూసివేసి నీటినీ నిల్వ ఉంచారు. యాసంగికి ముందుగానే ఎన్డీఎస్ఎ సదర్మాట్ మాట్ బ్యారీజ్ వద్ద నీటిని నిల్వచేసేందుకు అనుమతులు జారీ అయ్యే అవకాశాలున్నాయని ఇరిగేషన్ శాఖ అధికారులు ధీమాతో ఉన్నారు. ఇప్పటికే సదర్మాట్ బ్యారేజి నిర్మాణ పనులన్ని చివరి దశలో ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం 11 కోట్లతో చేపట్టిన విద్యుత్ సౌకర్యానికి సంబం చించిన పనులన్ని శరవేగంగా కొనసాగుతున్నాయి. డిసెంబర్ చివరి వరకు ఎలక్ట్రిఫికేషన్ పనులన్ని పూర్తి కానున్నాయి. ఎన్డీఎన్ఏ నుంచి అనుమతులు రాగానే నిల్వ చేసిన గోదావరి నీటిని ఈ బ్యారేజి ద్వారా యాసంగి పంట కోసం సాగునీటిని అందించేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. నిర్మల్, జగిత్యాల జిల్లాలోని మొత్తం 18 వేల ఎకరాలకు ఈ బ్యారిణి ద్వారా సాగునీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా రు. నిర్మల్ జిల్లాలో 13,120 ఎకరాలు, జగిత్యాల జిల్లాలో మరో 5 వేల ఎకరాలకు ఈ బ్యారేజీ ద్వారా సాగునీటిని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.లి చివరి దశలో నిర్మాణ పనులు సదర్మాట్ బ్యారేజ్ నిర్మాణ 2017 నవంబర్ లో అప్పటి సిటిపారుదల మంత్రి తన్నీరు హరీష్ కావు శంకుస్థాపన చేశారు. పనులు చివరి దశలో ఉన్నాయి. ఇప్పటికి బ్యారేజీ నిర్మాణ పనులన్ని పూర్తి కాగా ప్రస్తుతం ఎలక్ట్రిషన్ పనులు చివరి దశలో ఉన్నాయి. మొత్తం బ్యారేజీని రూ.676 కోట్లతో నిర్మిలచేందుకు ప్రతిపాదించారు. ఇందులో నుంచి ఇప్పటి వరకు రూ 374 కోట్లతో అగ్రిమెంట్ జరిగింది. 1170 ఎకరాల భూమిని సేకరించి దీని కోసం మా 120 కోట్లను భూములు కోల్పోయిన వారికి పరిహారంగా చెల్లించారు. దాదాపు ఏడాది క్రితం బ్యారేజీ పనులన్ని పూర్తికాగా "గేట్లకు సంబంధించి మొదట అంచనాలపై


పనులను పరిశీలిస్తున్న అధికారులు

కాంట్రాక్టర్లు అభ్యంతరం తెలపటంతో ప్రభుత్వం నిర్మాణానికి సంబబధించి అదనపు నిధులను కేటాయించింది. కాగా ఎలక్ట్రిఫికేషన్ పనులకు సంబంధించి ప్రతిపాదించిన రూ.14 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆలస్యంగా మంజూరు చేయడంతో పనులుస్తంభించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి అత్యధిక ప్రాధాన్య తనిస్తున్న క్రమంలో ఎలక్ట్రిఫికేషన్ పనులకు సంబం ఉంచిన రూ.14 కోట్లను విడుదల చేసింది. దీంతో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం డిసెంబర్ నెలాఖరు వరకు ఎలక్ట్రిఫికేషన్ పనులన్నీ పూర్తికావటంతో యాసంగి పంటకు సదర్ మాట్ నీరు అందుతుండడం రైతాంగానికి మేలు జరగనుంది. సదర్ మాట్ల పరిశీలన... సదర్ మాట్ బ్యారేజీ పనులు శరవేగంగా సాగుతున్నాయిగత మూడురోజులుగా ఇరిగేషన్ అధికారులు పనులను పరిశీలిస్తున్నారు. ఎస్ఈ రాజేంద్రప్రసాద్. ఈ అది. ఈ ఈ రాథోడ్ సురేంధర్ లు సదర్ మాట్ ప్రాతంలో జరుగుతున్న కరెంట్, వసతి గృహాల నిర్మాణ పనులు, రోడ్ల మరమ్మత్తులను పరిశీలించారు. జనవరి మొదటి వారంలో తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈమేరకు హెలిప్యాడ్ ఏర్పాటు పనులను అధికారులు ఎప్పటికప్పుడు పనులు పరిశీలిస్తున్నారు.

## యూరియాపై ఆందోళన వద్దు

కార్యకలాపాలకు పాల్పడే వారిపై, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. యూరియా విక్రయ కేంద్రాల వద్ద అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రైతులు దళారుల మాటలు నమ్మి అధిక ధరలకు యూరియా కొనుగోలు చేయవద్దని, రైతులు తమ అవసరాలకు తగ్గట్టుగా మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడైనా కృత్రిమ కొరత సృష్టించినా లేదా అధిక ధరలకు విక్రయించినా వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు లేదా కలెక్టరేట్ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత లేదు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 29 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇసుక, ఇటుక, ఇతర ముడి సామగ్రి కొరత లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం స్పష్టం చేశారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సామగ్రి తగినంత నిల్వ ఉందని, ఈ విషయంలో లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వినియోగించే ఇసుక, ఇటుకల విషయంలో ఎవరైనా ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించినా, అక్రమాలకు పాల్పడినా వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. లబ్ధిదారులు ఇసుక, ఇటుక కొరతకు సంబంధించి వస్తున్న తప్పుడు వార్తలను నమ్మవద్దని సూచించారు. ఎటువంటి సందేహాలకు తావు లేకుండా తమ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ లబ్ధిదారులను కోరారు.






## నిశిత పరిశీలనే పరిశోధనకు పునాది

**అట్టహాసంగా సైన్స్ ఫేర్ ఆరంభం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 29 ,( ప్రజాజ్యోతి ):** జిజ్ఞాసులు చేసే నిశిత పరిశీలనే పరిశోధనలకు పునాదులవుతాయని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. నిర్మల్ కొండాపూర్ శివారులోని సెయింట్ థామస్ పాఠశాలలో సోమవారం జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ ప్రారంభించారు. దైనందిన జీవితంలో ఎదురయ్యే అనుభవాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ఆ తెలుసుకోవాలనే కుతూహలమే కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సైన్స్ నిత్య నూతనం అవుతుందన్నారు . నూతన విషయాలను గుర్తించి అనేక ప్రయోగాల ,రుజువుల అనంతరం వివరణతో సమాజ ప్రయోజనాలకు అందించాలని వివరించారు. విద్యార్థుల్లో ఆలోచన శక్తిని పెంపోదించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న అన్నారు . మన చుట్టు వున్న ప్రపంచమంతా సైన్స్ తో మూడిపడివుందన్నారు. కొత్త విషయాలను గుర్తించడంలో విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు .అనంతరం విద్యార్థుల ప్రదర్శనలు చూసి పలు ప్రశ్నలు వేశారు. విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధికారి వినోద్ కుమార్ ఎసిజీ మూడరపు పరమేశ్వర్ సంఘ నాయకులు నరేంద్ర బాబు,భూమన్న యాదవ్ లక్షణ్, వేంకటేశ్వర్ రావు ,పెంటు అశోక్ తదితరులు పాల్గొన్నారు. అలకరించిన సాంస్కృతిక కార్యక్రమాలు సైన్స్ ఫేర్ ప్రదర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జానపద నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 29 ,( ప్రజాజ్యోతి ):** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్, అధికారులు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2026- 27 విద్యా సంవత్సరానికి సంబంధించి, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహణ గోడ ప్రతులను ఆవిష్కరించారు. 'మీ డబ్బు మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా వివిధ జిల్లా శాఖలకు సంబంధించి నూతనంగా కేవైసీ ప్రక్రియ పూర్తి చేసి, ఆక్టివేట్ చేసిన నూతన బ్యాంకు ఖాతాలను ఎల్డిఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులకు అందజేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకల్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు మా గ్రామాన్ని సందర్శించి గ్రామకంఠం ఏర్పాటు చేయండి

**అబ్దుల్లాపూర్ నూతన సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న**

**లోకేశ్వరం డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి):** కలెక్టర్ గారు మా గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సంస్థల అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ గారిని కలిసి సమస్యను విన్నవించారు ఈ సందర్భంగా సర్పంచ్ జయలలిత భోజన్న మాట్లాడుతూ మా గ్రామం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ రావడంతో పునరావాస గ్రామంగా ఏర్పడ్డ మా గ్రామం గత కొన్నేళ్లుగా ముధోల్ మండలం చింతకుంట గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామంగా ఉండేది గత ప్రభుత్వం కొత్త పంచాయతీల ఏర్పాటులో భాగంగా మా గ్రామం2018 సంవత్సరంలో నూతన పంచాయతీగా పురుడు పోసుకుంది కానీ మా గ్రామానికి గ్రామ కంఠం లేకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు దయచేసి



మా గ్రామాన్ని సందర్శించి గ్రామకంఠం ఏర్పాటు చేసే దిశలో అధికారులను అప్రమత్తం చేయాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ గారిని సర్పంచ్ వేడుకున్నారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు రెండో విడతలో మంజూరు చేయాలని ఆయనను కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కండెల సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన తోనే చైతన్యం సాధ్యం

**బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే**

**గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ**

**నిర్మల్, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** దనిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో



వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## కృష్ణంరాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**ఖానాపూర్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మాజీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఖానాపూర్ పట్టణంలోని ఆయన మాజీ వ్యక్తిగత సహాయకులు వడ్డేపల్లి కృష్ణంరాజు మాతృ మూర్తి ఇటీవల మరణించింది.విషయం తెలిసిన మంత్రి సోమవారం కృష్ణంరాజు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు ఈ కార్యక్రమంలో నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ నిర్మల్ జిల్లా పద్మశాలి సంఘం నాయకులు చిలక రమణ జల్దారమణా రైతు సమన్వయ అధ్యక్షులు వెంకట్రావు రెడ్డి తాజా మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు మాజీ మంత్రి వెంట ఉన్నారు

# నేడుముక్కోటి ఏకాదశి దర్శనం

**బోథ్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కుచులాపూర్ సమీపంలో ఉన్న ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వారం గుండా వైకుంఠ ద్వార దర్శనం మంగళవారం ఉంటుందని ఆలయ పూజారి వేద పండితులు సదానంద శర్మ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను తెలుపుతూ



ఉదయం 9.30గంటలకు గోవింద నామస్మరణలతో ఉత్తరద్వారానికి పూజలు నిర్వహించి వైకుంఠంలో ఉన్న స్వామివారి దర్శనభాగ్యం ఉంటుందని తెలిపారు. భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకోవాలని కోరారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

- శారీరక దృఢత్వంతో సంపూర్ణ ఆరోగ్యం పెంపొందుతుంది
- క్రమశిక్షణ అలవడుతుంది-గ్రామాల మధ్య స్నేహభావం
- గొడవలకు తావు లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలి
- బోథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. గురుస్వామి

**బోథ్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** మండలంలోని దన్నూరు బి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే తాలుకాస్థాయి క్రికెట్ పోటీలను సిఐ,డి. గురుస్వామి సోమవారం ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటుగా శారీరక దృఢత్వం పెంపొందుతుందని, అలాగే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతలో క్రీడల వల్ల ప్రతిభ ప్రకాశిస్తుందని తెలిపారు. క్రమశిక్షణ అలవాడడమే, కాకుండా గ్రామాల మధ్య స్నేహభావం వెల్లి విరుస్తుందని చెప్పారు. ఏదేమైనా ప్రతి ఒక్కరు గొడవలకు తావు లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ సాయి, సర్పంచ్, ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి, ఉప సర్పంచ్, కారం సుజాత రవి, యువజన సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, యువజన సంఘం యూత్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సన్నధాన్యం బోనస్ చెల్లించాలంటూ రైతుల రాస్తారోకో

**తాసిల్దార్ సుజాత రెడ్డి హామీ తో విరమణ**



**ఖానాపూర్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరి సన్నధాన్యం పండిస్తే కింటాలుకు 500 చొప్పున బోనస్ చెల్లిస్తామంటూ ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వెంటనే బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ చేయాలని ఖానాపూర్ తిమ్మాపూర్ రైతులు కోరారు సోమవారం మధ్యాహ్నం రైతులు నిర్మల్ – ఖానాపూర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేసారు దీంతో రాకపోకలు స్తంభించచపోగా ఖానాపూర్ ఎస్సై రాహుల్ క్కైక్వాడ్ పందోబస్తు ఏర్పాటు చేసారు ఎమ్మార్వో రావాలంటూ రైతులు డిమాండ్ మేరకు తాసిల్దార్ సుజాత రెడ్డి సంఘటన స్థలానికి విచ్చేసి జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి త్వరలో బ్యాంకు ఖాతాల్లోకి ప్రభుత్వం జమ చేస్తుంది అన్న భరోసాతో రాస్తారోకో ధర్నాను రైతులు విరమించారు ఈ కార్యక్రమంలో రైతులుసల్ల చంద్రహాస్, తాళ్ల నడిపి భీమేశ్వర్, భీమనాతి గంగరాజం, లాందేరి రాజీవ్, దాసరి పోషన్న, మట్టేరి గంగాధర్, బీరయ్య, బ్రహ్మరౌతు రామకృష్ణ, మాదాసు నాగరాజు, చిలుకూరి గంగ నర్సయ్య, జంగాల చిన్న భీమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు



# సైబర్ నేరాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు

**తెలియని లింకులు క్లిక్ చేయొద్దు ప్రమాదం లో పడొద్దు**

**ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై అవగాహన**

**పోస్టర్ విడుదల చేసిన జిల్లా ఎస్పీ**

**నిర్మల్, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో సైబర్ నేరాలు రోజు రోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అప్రమత్తత పెంచడం లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అనే ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించే పోస్టర్‌ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల విడుదల చేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మీ వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్లు, బ్యాంక్ వివరాలు, ఓటిపి లను ఎవరితోనూ పంచుకోవద్దని అన్నారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్, బెదిరింపుల



గురించి భయపడవద్దని అన్నారు. డబ్బును బదిలీ చేయమని లేదా నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఇటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని పేర్కొన్నారు. మీరు ఏదైనా మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా 1930 లేదా tgcsb.police.gov.in వెబ్సైట్ లో ఉన్న చాట్ బాట్ కు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇంచార్జి వెంకట రమణ, ఆర్.ఎస్.ఐ శ్రావణి, సైబర్ క్రైమ్ సిబ్బంది ఉన్నారు.

# ఏడవ రోజూకు చేరుకున్న జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష

**జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చే వరకు మేము అండగా ఉంటాము**

**నిర్మల్ జర్నలిస్టుల దీక్షకు సీపీఐ రాష్ట్ర, జిల్లా నేతల సంఘీభావం**

**?నిర్మల్, డిసెంబర్ 29 ( ప్రజాజ్యోతి)::** నిర్మల్ జిల్లా జర్నలిస్టులు తమ న్యాయమైన ఇళ్ల స్థలాల సాధన కోసం చేపట్టిన పోరాటం నేటితో ఏడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ముందు జరుగుతున్న దీక్షా శిబిరాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, జిల్లా కార్యదర్శి భుక్య రమేష్, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎస్. విలాస్, సీనియర్ నాయకులు ఎస్.ఎన్ రెడ్డి, శ్రీనివాసచారి సందర్శించి జర్నలిస్టులకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం వారం రోజులుగా నడిరోడ్డుపై దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలం ఇచ్చే వరకు సీపీఐ పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని, ఈ పోరాటంలో జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ద?ఎన్నికల సమయంలో జర్నలిస్టుల చుట్టూ తిరిగే నాయకులు, గెలిచిన తర్వాత వారి సమస్యలను విస్మరించడం వారి కపట నీతికి నిదర్శనం.



భూబకాసురులకు వందల ఎకరాలు ధారాదత్తం చేస్తున్న ఈ పాలకులు, సమాజానికి దిశానిర్దేశం చేసే జర్నలిస్టులకు కొన్ని గజాల స్థలం ఇవ్వడానికి కోర్టు కేసుల సాకులు చెప్పడం హాస్యాస్పదంఅని ధ్వజమెత్తారు. ?కలమెత్తిన జర్నలిస్టులు కదం తొక్కితే పాలకుల పునాదులు కదులుతాయని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో జర్నలిస్టులతో కలిసి సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు.

# కృష్ణంరాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**ఖానాపూర్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర మాజీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఖానాపూర్ పట్టణంలోని ఆయన మాజీ వ్యక్తిగత సహాయకులు వడ్డేపల్లి కృష్ణంరాజు మాతృ మూర్తి ఇటీవల మరణించింది. విషయం తెలిసిన మంత్రి సోమవారం కృష్ణంరాజు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు ఈ కార్యక్రమంలో నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ నిర్మల్ జిల్లా పద్మశాలి సంఘం నాయకులు చిలక రమణ జల్దారమణా రైతు సమన్వయ అధ్యక్షులు వెంకట్రావు రెడ్డి తాజా మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలు సర్పంచులు మాజీ మంత్రి వెంట ఉన్నారు

**పి పి కల్వకట్ల వినోద రావు పరామర్శ**

తదుపరి నిర్మల్ జిల్లా పబ్లిక్ ప్రసిస్యూటర్ కల్వకుంట్ల వినోద రావు తో పాటు ప్రముఖ న్యాయవాదులు విశ్వాస్ రెడ్డి కవితా రెడ్డి తదితరులు సైతం పరామర్శించారు







# గోదావరి పుష్కర ఘాట్ల స్థల పరిశీలన

# పుష్కరాలకు అధికారులు సన్నద్ధం

**మామడ డిసెంబర్ 30 ( ప్రజా జ్యోతి) :** మామడ మండలంలోని పోన్కల్ గ్రామంలో గల నూతన నాగదేవత ఆలయం ( సదర్మాట్ బ్యారేజ్) వద్ద నూతన పుష్కర ఘాట్ల ఏర్పాటుకు మండల అధికారులు స్థల పరిశీలన చేశారు. 2027 లో రాబోయే పుష్కరాల ఏర్పాట్ల కొరకు ముందస్తుగా అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. నూతన పుష్కర ఘాట్ల నిర్మాణం కొరకు పోన్కల్ గ్రామ బీడీసీ సభ్యులతో కలిసి స్థల పరిశీలన చేశారు . ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఎంపిడివో సుశీల్ తో పాటు గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మి రాజారెడ్డి, వీడిసి మెంబర్ అట్లా ఉమేష్, మరియు నిమ్మతోట గంగారెడ్డి, శ్రీ హరి, సిలివేరి నందు, ఇప్ప గంగారెడ్డి తో పాటు పలువురు గ్రామ ప్రజలు ఉన్నారు

# మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం

**-బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్,**

**-ఎంపిడిఓ రమేష్**

**బోథ్, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** మాసం అనిల్ తన తల్లి జ్ఞాపకార్థకం మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ స్థాపించి అమ్మ పేరు మీద సేవలు చేయడం చాలా గొప్ప విషయం అని బోథ్ సర్పంచ్ అన్నపూర్ణ మరియు ఎంపిడిఓ రమేష్ అన్నారు సోమవారం మండల కేంద్రం లోని గ్రామపంచాయితీ కార్యాలయం లో పారిశుధ్య కార్మికులు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా ఎంపీడీవో రమేష్ , సర్పంచ్ అన్నపూర్ణ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రమేష్ మాట్లాడుతూ మాసం అనిల్ యొక్క ప్రతి సేవ కార్యక్రమం లో నేను అతిథిగా వెళ్ళాను గత సంవత్సరం కూడా దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇలాగే మరిన్ని సేవలు చేయాలి అని తెలిపారు అలాగే ప్రతి కార్యక్రమం లో భాగస్వామ్యం అవుతా అని తెలిపారు మరియు బోథ్ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ మాట్లాడుతూ మాసం అనిల్ నాకు చాలా పరిచయస్తుడు అని అనిల్ యొక్క ప్రతి ఒక్క సేవా కార్యక్రమం చూస్తా అని చిన్న వయసులో తల్లి పేరు మీద ఇలా పెద్ద పెద్ద సేవ కార్యక్రమాలు చేయడం గొప్ప విషయం అని తెలిపారు. ఇలాగే మరిన్ని సేవ కార్యక్రమాలు చేయాలి అని సర్పంచ్ అయ్యాక నా మొదటి కార్యక్రమం ఇదే అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పుండ్రు విజయ లక్ష్మీ, పంచాయితీ కార్యదర్శి అంజయ్య,మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ వార్డు సభ్యులు మేడిచెల్మ రూప ప్రవీణ్, కరిపే శ్రీనివాస్,బిట్లింగ్ గిరీష్ మరియు మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కుట్టు మిషన్ నిర్వాహకురాలు శ్రీజ మరియు సన్నీ రెడ్డి గ్రామపంచాయితీ సిబ్బంది మరియు కుట్టు మిషన్ శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు



# నేడే ముక్కోటి వైకుంఠ ఏకాదశి



**శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ఏర్పాట్లు**

**400 ఏండ్ల చరిత్ర కలిగిన అతి పురాతన ఆలయం దేవరకోట**

**భక్తుల కొరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ చైర్మన్**

**నిర్మల్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైనటువంటి 400 ఏళ్ల చరిత్ర కలిగినటువంటి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవరకోట యందు ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈరోజు ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని కార్యక్రమాలు ఉదయం 5 గంటల నుండి ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా దేవరకోట ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీనివాస్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం ఐదు గంటలకు స్వామివారి పూజా కైంకార్యాలతో స్వామివారి పూజలు ప్రారంభమై స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు జరిపి షోడశ ఉపచార పూజలు నిర్వహించి స్వామివారికి అలంకరణ, పల్లకి సేవా గావించి తదనంతరము భక్తులకు స్వామివారి దివ్య దర్శన భాగ్యాన్ని కల్పిస్తారు. భక్తులు ఉత్తర ద్వారం గుండా వచ్చి స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. మా అంచనా ప్రకారం 40,000 మంది వరకు వచ్చి స్వామివారిని దర్శించుకుని పునీతులు అవుతారని మేము భావిస్తున్నామని తెలియజేశారు కావున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా తగు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధికారులు పోలీస్ సిబ్బంది ఎండోమెంట్ అధికారులు వైద్యశాఖ అధికారులు మున్సిపల్ వ్యవస్థ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైనటువంటి ఏర్పాట్లు చేయడం జరిగింది అని ఆలయ చైర్మన్ తెలియజేశారు.

# కార్పొరేట్ల నాలుగు లేబర్ కోడ్స్ జీవోలను రద్దు చేయాలి



**టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ**

**నిర్మల్, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో టియుసిఐ కార్యవర్గ సమావేశం టీఎన్జీవో భవన్లో జరిగింది. ఈ సమావేశానికి టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎల్ పద్మ. హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజిస్తూ జీవో విడుదల చేయడం జరిగింది. ఈ జీవో ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను సవరణ చేస్తూ, కార్మిక హక్కులను కాలరాసే విధంగా ,కార్మికుల శ్రమలను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టే విధంగా ఉన్నాయని, కార్మికుల ప్రయోజనాలకు ఆటంకంగా ఉన్నాయని, సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు, కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న చట్టాలే సరియైన పద్ధతిలో అమలు కాకపోవడంతో, కార్మికులకు కనీస వేతనాలు పొందలేని పరిస్థితిలో ఉన్నారని ఇప్పటికీ కనీస వేతనాలు కార్మికులు అమలకు నోచుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న,జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి ఆర్ రామ లక్ష్మణ్, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ గంగన్న, కోశాధికారి ఎండిగపూర్, .టి యు సి ఐ జిల్లా నాయకులు కే సాయన్న, కే లక్ష్మి, గంగామణి, రేష్మ, రాహు ఖాన్,దేవవ్వ, భీమవ్వ తదితరులు,పాల్గొన్నారు.





# గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వ కృషి చేస్తుంది

**మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్**

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. ఇటీవల సర్పంచుగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న కొన్ని రోజులలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండలంలోని రాచాపూర్ గ్రామంలో సోమవారం రోజున ఎస్సీ కుల సంఘ భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ భూసి ముత్యం తో కలిసి 5 లక్షల రూపాయల నిధులతో ఎస్సీ కుల సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సాతం గంగారాం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, వార్డ్ సభ్యులు గుండారపు రాకేష్, గుండారపు పెద్ద ముత్తవ్వ, అంబేద్కర్ సంఘ సభ్యులు వినోద్, రాములు, రాజు, ప్రశాంత్, హరీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వర గా పరిష్కరించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్**

**ఉట్నూరు,డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో అంది న దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరి ష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసు కోవాలని ఉట్నూర్ సమగ్ర గిరి జన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్య లపై అర్జీదారుల నుండి దరఖా స్తులు స్వీకరించారు. తాండూ ర్ మండలం రేచిని గ్రామానికి చెందిన సత్యనారాయణ తన కు భూమి మంజూరు చేయాల ని కోరుతూ అర్జీ సమర్పించా రు. కడెం మండల కేంద్రానికి చెందిన ప్రభాకర్ తనకు రుణ సదుపాయం కల్పించి ఆర్థిక చే యూత అందించాలని కోరు తూ అర్జీ సమర్పించారు. జ న్నారం మండలం కామనపల్లి గ్రామానికి చెందిన గ్రామస్థులు తమకు ఇందిరమ్మ ఇండ్లు మం జూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖ లకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖా స్తులను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పా ల్గొన్నారు.



# పక్కదారి పడుతున్న ఆశ్రమ సరుకులు







ఆశ్రమ పాఠశాలలో గిరిజన పి ల్లలు విద్యా పరంగా తీర్చిది ద్దేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసింది. భోజన సౌక ర్యంతో పాటు వసతి ని కూడా ఏర్పాటు చేసింది అంతేకాదు విద్య కూడా అక్కడే బోధించేం దుకు ఉపాధ్యాయులను కూ డా నియమించింది. 24 గంట లు వారితో గడిపేందుకు, సకల సౌకర్యాలు చూసేందుకు ప్రత్యే క సిబ్బందిని నియమించింది. అయితే అధికారుల నిర్లక్ష్యం, అసమర్థత వల్ల అవి పూర్తిగా ఆశించిన ఫలితాలను ఇవ్వ లే కపోతున్నాయి. విద్యార్థుల కు కడుపునిండా భోజనంతో పా టు ఉన్నత విద్యను అందిం చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. అయి తే విద్యార్థులకు మంచి నీ బో ధించాల్సిన ఉపాధ్యాయులు పక్కదారులు పడుతున్నారు. అంతేకాదు వారికి వసతిని ఏ ర్పాటు చేయడంతో పాటు భో జన సదుపాయాలు చూడా ల్సిన వార్డెన్ లు కూడా పక్క చూపులు చూస్తున్నారు. ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభు త్వం విద్యార్థులకు మంచి పౌ ష్టిక ఆహారం అందించేందుకు మెనూ కూడా పెంచింది. మం చి మెనూ ను అందిస్తూ సరుకులను సరఫరా చేస్తుంది. అయి తే వార్డెన్ లు ఉపాధ్యాయులు మీలాకత్ అయి వాటిని పక్క దారి పట్టిస్తున్నారు. విలువైన సరుకులను బయట మార్కెట్ లో విక్ర యించుకుంటున్నారు. విద్యార్థుల పొట్టగొట్టి అంతో, ఇంతో విద్యార్థులకు అందజేసి మెనూ ప్రకారం ఏ మాత్రం అం దజేయకుండా మిగులు వాటు చేసుకుని బయట మార్కెట్ కు తరలించి జేబులు నింపుకుం టున్నారు. ప్రిన్సిపాల్, వార్డెన్లు మిలాకత్ అయి విచ్చలవిడిగా అవినీతి అక్రమాలకు పాల్పడు తున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించకుం డా భోజనానికి సంబంధించిన సరుకులను బయట మార్కెట్లో విక్రయించుకుంటున్నారు. అం తేకాదు వారి ఇళ్లలో కూడా పి ల్లలకు అందించాల్సిన సరుకులను వాడుకుంటూ పిల్లల పొ ట్ట కొడుతున్నారు. లక్షలాది రూపాయలు వేతనాలు పొం దుతున్న ప్రిన్సిపాల్ లు, వార్డే న్ లు ఇక పక్క చూపులు చూ స్తూ విద్యార్థుల పొట్టగొడుతూ సరుకులను బయట మార్కెట్లో విక్ర యించుకుంటున్నారు. ప్రభుత్వ వేతనాలు పొందు తూ నే అక్రమంగా సంపాదించేందు కు వక్ర మార్గాలను ఎంచుకుం టున్నారు. తాజాగా ఇచ్చోడ మండలంలో ఓ వార్డెన్, ప్రిన్సి పాల్ లు సంయుక్తంగా పిల్లల పొట్టగొట్టి పిల్లలకు భోజన రూ పంలో పెట్టాల్సిన సరుకులను బయట మార్కెట్ లో తరలి స్తుండగా గ్రామస్తులు రెడ్హాండ్ గా పట్టుకున్నారు. సోమవారం ఇచ్చోడ మండలంలోని మేడి గూడ ఆశ్రమ పాఠశాలకు చెం దిన సరుకులను ఒక ఆటోలో బయట మార్కెట్ కు తరలి స్తుండగా కొందరు కాపుకాచి రెడ్ అండ్ గా పట్టుకొని అధికారులకు అప్ప జెప్పేందుకు తీసుకుని వెల్తుండగా ఆ సరు కులను ఆటోలో తరలి స్తుండ గా పట్టుకుండగా వెంటనే వారి నుంచి తప్పించుకుని అగంత కుడు పారిపోయాడు. ఆ సరు కులతో పారి పోవడంతో ఒక్క సారిగా విద్యార్థుల తల్లిదండ్రు లు కంగుతిన్నారు. ఈ తతం ఘం గత కొంతకాలం నుంచి జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కొందరు ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకుపోయా రు. మేడిగూడ ఆశ్రమ పాఠశాలనుంచి పిల్లలకు మెనూ ప్రకా రం భోజనం అందించకుండా నిత్యావసర సరుకులను పక్కదారి పట్టిస్తున్నారని ఇటీ వలే ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి కూడా ఫిర్యాదులు వెల్లాయి. అయినప్పటికీ వారి లో ఎలాంటి చలనం లేకపోవ డంతో బరితెగించిన వార్డెన్, ప్రిన్సిపాల్ లు నిర్భయంగా ఆటోలో నిత్యవసర సరుకుల ను తరలిస్తుండగా నిత్యవసర సరుకులు ఒక్కసారిగా పట్టు పడడంతో కంగు తిన్నారు. అధికారులు అవ్వకయ్యారు. తమకు బ్రేక్ ఫాస్ట్ సరిగ్గా ఇవ్వడంలేదని, భోజనం మెనూ ప్రకారం పెట్టడం లేదని విద్యా ర్థులు వాపోయారు. ఈ మేడిగూడా ఆశ్రమ పాఠశాలల్లో దా దాపు 500 మంది విద్యార్థినీ లు చదువుకుంటున్నారు. సిబ్బంది జరుపుతున్న అవినీతి, అక్రమాలు బయట పెడితే త మపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడతారనే భయంతో వి ద్యార్థినీలు ఇంతకాలం ఎవరికీ చెప్పు కోలేక పోయారు. తమ కు ప్రతిరోజు గుడ్లు వండి పెట్టా ల్సి ఉండగా ఎప్పుడో ఒకసారి గుడ్లు వండి పెడతారని విద్యా ర్థులు చెప్పుకొచ్చారు. దాదాపు 500 మంది పిల్లలు చదువు కుంటున్న ఈ పాఠశాల ల్లో ప్రతిరోజు 250 కేజీల బియ్యం పెట్టాల్సి ఉండగా కేవలం 50 నుంచి 100 కిలోలు బియ్యం మాత్రమే పెడుతూ సరిపెడుతున్నట్లు విద్యార్తినీలు తెలిపా రు. కందిపప్పు ప్రతిరోజు 10 కిలోలు పెసరపప్పు తొమ్మిది కిలోలు వండి ఇవ్వాల్సి ఉండగా కేవలం 3 నుంచి 4 కిలోలు చొప్పున మాత్రమే వండి పెడుతున్నారని పేర్కొ న్నారు. ఈ వంటకాలకు ప్రతి రోజు 9 ఆయిల్ కిలో గ్రాముల ఆయిల్ వాడాల్సి ఉండగా కేవ లం 5 కిలోలు మాత్రమే ఉప యోగిస్తున్నారు. గత నెల రోజుల నుంచి పిల్లలకు పాలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వడం లేదని అంతేకాకుండా ప్రతిరోజు పల్లి బెల్లం ఇవ్వాల్సి ఉండగా పల్లి పట్టిలు రాగులు తదితర సరుకులన్నీ ఏమాత్రం నేను ప్రకారం ఇవ్వకుండా నొక్కేస్తున్నారని విద్యార్థులు వాపోయారు అంతేకాకుండా వారానికోసారు ఇవ్వాల్సిన మాంస ఆహారం కూడా సక్రమంగా ఇవ్వడం లేదని 50 కిలోలు చికెన్ అందాల్సి ఉండగా కేవలం 20 నుంచి 30 కిలోలు మాత్రమే తెప్పించి వం ట చేసి పెడుతున్నారని, ప్రతి విద్యార్థికి 100 గ్రాములు ఇ వ్వాల్సి ఉండగా కనీసం 50 గ్రా ములు కూడా ఇవ్వడం లేదని విద్యార్థులు తెలిపారు. ఇలా ఆశ్రమ పాఠశాలల్లో మెనూ ప్ర కారం ఇవ్వకుండా సరుకుల ను నొక్కేస్తూ పెద్ద మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.




## విచారణ జరుపుతున్నాం

పిచ్చోడ మండలం మేడిగూడ ఆశ్రమం పాఠశాల నుంచి సరుకులు అక్రమంగా తరలి వెళ్తుండగా గ్రామస్తులు కొందరు పట్టుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆటోలో తీసుకెళ్తూ ఉండగా పట్టుకుండగా ఆటో యజమా ని పారిపోయినట్లు గ్రామస్తులు తెలిపారని దానిపై విచారణ జ రుపుతున్నామని నిజమని తే లితే ఆ పాఠశాల వార్డెన్, ప్రిన్సి పాల్ పై చర్యలు తీసుకుంటా మని ఇచ్చోడ ఏటిడిఓ తెలిపా రు. ఈ పాఠశాలలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నట్లు ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదులు వెళ్లాయని దీనిపై విచారణ జరిపి ఇటీవలే ఉన్నతాధికారులకు నివేదిక పంపించామని అయినప్పటికీ తాజాగా మరొకటి బయటకు వచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థుల ను విచారించి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని వారిపై ఉన్నతాధికారులు తప్పకుండా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

## వార్డెన్ ప్రిన్సిపల్ లను సస్పెండ్ చేయాలి

విద్యార్థుల పుట్టగొడుతూ సరు కులను బయట మార్కెట్ కు తరలిస్తున్న మేడిగూడ ఆశ్రమ పాఠశాల వార్డెన్, ప్రిన్సిపాల్ లను తక్షణమే సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆ పాఠశాల నుంచి ఒక ఆటో లో సరుకులను తరలిస్తుండగా తాము పట్టుకొని అధికారులకు అప్ప జెప్పడానికి వెళుతుండ గా ఆటో యజమాని సరుకుల తొ పారిపోయాడని వారు తెలి పారు. ఆదివాసి గిరిజన హ క్కుల పోరాట సమితి తు డుం దేబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షుడు ఆత్రం మహేందర్, మేడిగూడ రాయి సెంటర్ సార్ మేడి పటే ల్ మడావి భీమ్ రావు, గ్రామ స్తుడు అరక శ్రీరాంలు మాట్లా డుతూ మేడి గూడ ఆశ్రమ పాఠశాల నుంచి గత కొంత కాలం నుండి సరుకులు అక్ర మంగా తరలిస్తున్నారని, వి ద్యార్థులకు సక్రమమైన మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని వారు పేర్కొన్నారు. తక్షణమే ఈ అక్రమ సంపాదనకు ఎగబడుతున్న మేడిగూడ ఆశ్ర మ పాఠశాల వార్డెన్, ప్రిన్సిపాల్ లపై చర్యలు తీసుకోవాలని లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందో ళన చేపడుతామని హెచ్చరిం చారు.

# పెంచిన జీతాలు నోచుకోని భైంసా మున్సిపల్ కార్మికులు



**వేతనాలు వెంటనే పెంచాలని డిమాండ్**

**జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**నిర్మల్, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 2023లో అన్ని మున్సిపల్ లో జీతాలు పెంచితే,భైంసా మున్సిపల్ లో అమలు కావడం లేదు. వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈరోజు జాయింట్ కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మెనసురేష్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భైంసా మున్సిపల్ కార్మికులకు 30శాతం పిఆర్సీ పెంచిన్న వేతనం అమలు చేయడం లేదు. జీవో -60 ప్రకారం తో పాటు కేటగిరి వైజ్ గా, స్కిల్డ్, ఆన్ స్కిల్డ్ వారీగా వేతనాలు 16,600 రూపాయలు కార్మికులకు చెల్లించాలి.భైంసా మున్సిపాలిటీ కార్మికుల శ్రమ దోపిడీ ఆపాలి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీ కార్మికులకు 2023 సంవత్సరంలో రూ.10,500 వేతనం పై 30శాతం పిఆర్సీ పెంచి వేతనాలు అమలు చేశారు. కానీ భైంసా మున్సిపాలిటీలో మాత్రం ఇప్పటివరకు ఈ వేతనాలు అమలు చేయకుండా కార్మికులను తీవ్ర శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. ఈ విషయంపై భైంసా మున్సిపల్ అధికారుల, ముఖ్యంగా ఇంచార్జి కమిషనర్ వైఖరిపై సీఐటీయూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.ఒక్కో మున్సిపల్ కార్మికుడి నుంచి నెలకు సుమారు రూ.6,100 వరకు వేతన దోపిడీ జరుగుతోందని సీఐటీయూ ఆరోపించింది.మమ్మల్ని దోపిడీ చేయకండి మా వేతనాలు మాకు ఇవ్వండి అంటూ భైంసా పట్టణ మున్సిపల్ కార్మికులు చేస్తున్న ఆందోళన ఈరోజుతో 11వ రోజుకు చేరుకుంది. చెత్త తొలగింపు వంటి కీలక పనులు చేస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కారణమవుతున్న మున్సిపల్ కార్మికులు, అధికారుల నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్మికులు 9 రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ భైంసా మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ప్రేక్షక పాత్ర వహించడం దుర్మార్గమని సీఐటీయూ నాయకులు విమర్శించారు. కార్మికులకు ఎంత వేతనం చెల్లిస్తున్నారు, వారి సమస్యలు ఏమిటి, వారి బాగోగులు చూడాల్సిన బాధ్యత కమిషనర్‌ది కాదా అని ప్రశ్నించారు.అట్టడుగు స్థాయిలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్స్ శ్రమను దోచుకోవడానికి అధికారులకు మనసెట్ల వస్తుందని సీఐటీయూ ప్రశ్నించింది. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న జీవో -60 ప్రకారం అదేవిధంగా కేటగిరి వైజ్ గా స్కిల్డ్,అండ్,స్కిల్డ్ వారీగా మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.19500 వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేసింది. 2023 నుంచి ఇప్పటి వరకు అమలు కాని వేతనాలను తిరిగి కార్మికులకు చెల్లించాలి అని స్పష్టం చేసింది.ఇప్పటివరకు వారాంతపు సెలవులు, పండగ సెలవులు ఇవ్వకుండా కార్మికులకు నష్టం కలిగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మిక చట్టాలు భైంసాలో పని చేస్తున్న కార్మికులకు వర్తించవా అనే ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే 2011 నుండి పీఎఫ్ డబ్బులు అకౌంట్లలో జమ చేయకపోవడం,పీఎఫ్ కి సంబంధించిన యేస్సే మెస్స్ లు కూడా రాకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొంటూ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భైంసా మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు అబ్దుల్.ఆరిఫ్, యూనియన్ ఉపాధ్యక్షులు కదం. బాబు,సైద్ కద్దుస్,వికాస్, ప్రధాన కార్యదర్శి గదేవాడ్.శివ,సహాయ కార్యదర్శిలు నగేష్, గంగా,సావిత్రి, విజలక్ష్మి, సౌత్రబాయ్, కోశాధికారి సలీం, నాయకులు అదేలాబాయి, లలిత, జయ తదితరులు పాల్గొన్నారు







# జిల్లాకు నూతన శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ కు పూల మొక్క అం దజేసి శిక్షణ ప్రారంభం**

**ఐదు నెలలు జిల్లాలో శిక్షణ తీ సుకోనున్న నూతన ఐపిఎస్**

**బీహార్ రాష్ట్రం పాట్నా పుట్టిన స్థలం, 2023 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన వారు**

**నేషనల్ పోలీస్ అకాడమీ హై దరాబాద్ నందు ఐపీఎస్ శిక్షణ**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 29, (ప్రజా జ్యోతి) :** 2023 ఐపిఎస్ బ్యాచ్ చెందిన రాహుల్ కాంత్ నూతన ఐపీ ఎ స్ సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా ఎస్పీ అ ఖిల్ మహజన్ ఐపిఎస్ ని పూ ల మొక్క అందజేసే శిక్షణను ప్రారంభించనున్నారు. రాహుల్ కాంత్ బీహార్ రాష్ట్రం పాట్నా కు చెందిన వ్యక్తి, ఐఐటి గోవా టి లో కంప్యూటర్ సైన్స్ లో గ్రా డ్యుయేషన్ పూర్తి చేసి, 2023 బ్యాచ్ ఐపీఎస్ లో నేషనల్ పో లీస్ అకాడమీ హైదరాబాద్ నందు శిక్షణ పొందారు. ఈ రో జు నుండి ఐదు నెలల పాటు ఆదిలాబాద్ జిల్లాలో పోలీసు విధులను శిక్షణను తీసుకొను న్నారు. ఆదిలాబాద్ జిల్లా అడ వుల జిల్లాగా, ఆదివాసీలతో మమేకమై ఉంటుందని, శాంతి భద్రతల సమస్యలు తలత్త కుండా పరిపాలన విధానాన్ని శిక్షణ తీసుకోనున్నారు.పోలీసు విభాగంలో ఉండే ప్రతి అంశా న్ని క్షుణ్ణంగా పరిశీలించి నేర్చు కొని శిక్షణను తీసుకోనున్నారు.



